NASS

National Alliance for Social Security

# National Alliance for Social Security

## బుక్ లెట్

# సాంఘిక భద్రతా కోడ్ -2020

**SOCIAL SECURITY CODE 2020**

## రూల్స్ రూపొందించుట(కేంద్రం)

## చట్ట సవరణలకు ప్రతిపాదనలు & సవాళ్ళు

APVVU

BWI Building and Wood Workers' International

Homenet SOUTH ASIA

NASVI

NDWU

SAVE

SEWA

# ముందు మాట (PREAMBLE)

మన దేశంలోని మొత్తం కార్మికుల్లో93 శాతం మంది అసంఘటిత రంగంలో వున్నారు. వీరు దేశ ఆర్తికాభివృద్ధిలో 72 శాతం వాటా కలిగివున్నారు. 50 కోట్లకు పైగా వున్న వీరిలో అత్యధికులు రోజుకు 100 రూపాయలకంటే తక్కువ సంపాదన (వేతనం )తో జీవిస్తున్నారు. ఐతే వీరి కోసం ప్రభుత్వం ఇప్పటివరకూ చట్ట బద్దత గల ఎలాంటి సామాజిక భద్రతను కల్పించ లేదు. పైగా కోడ్ పేరుతో 16 కార్మిక సంక్షేమ చట్టాలను కలగలిపి ఒక చట్టం చేయబోతోంది. ఈ కోడ్ ద్వారా ఇప్పటివరకు వున్న కార్మిక చట్టాల్లోని అనేక ప్రయోజనాలను కుదించే ప్రయత్నంలో వుంది. అసంఘటిత రంగ కార్మికుల కోసం 2008 లో చేసిన సామాజిక భద్రతా చట్టాన్ని ఇంతవరకు అమలు చేయకపోగా ఈ కొత్త కోడ్ లో కలపబోతోంది. కాబట్టి ఈ కోడ్ ప్రవేశికలోనే అసంఘటిత రంగ కార్మికుల భద్రతకు గ్యారెంటి ఇస్తున్నట్టు ప్రకటించాలి. ఏడు దశాబ్దాలుగా ప్రభుత్వ పథకాల అమలులో వీరిని లబ్దిదరులుగానే పరిగణించడం జరుగుతోంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వీరిని కార్మికులుగా గుర్తించే విషయం లో ఆసక్తి గానీ, రాజకీయ నిబద్దత గానీ ఎప్పుడూ లేదు. కేవలం స్కీముల పేరుతో చాలీ చాలని నిధులు కేటాయిస్తూ కాలం గడిపేస్తున్నారు. కనీసం ఆ స్కీములైనా అందరికీ అందడం లేదు. కారణం స్థానిక రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలు, అధికారుల అవినీతి, నిర్లక్ష్య ధోరణి. ఎన్నికల సమయం లో అన్ని పార్టీలూ అనేక వాగ్దానాలతో ప్రజలను ప్రలోభ పెట్టి, అధికారంలోకి రాగానే వాటిని గాలికొదిలేస్తున్నారు. అసంఘటిత కార్మికులు పోరాడి వీటిని సాధించుకునే స్థితిలో లేరు. వీరు ఒకే వృత్తి కానీ, ఒకే సంస్థలో కానీ పనిచెయ్యడం లేదు. వ్యవసాయదరులుగా, కూలీలుగా, నిర్మాణ కార్మికులుగా, చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ, ఇళ్ళల్లో పనిచేస్తూ, స్వయం ఉపాధి కల్పించుకుంటూ జీవిస్తున్నారు. ప్రభుత్వమే వీరిని గుర్తించి, కార్మికులుగా నమోదు చేసుకుని చట్ట బద్దంగా సామాజిక భద్రత కల్పించాలి. వ్యవసాయ వృత్తిదారుల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలని అసంఘటిత కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ప్రభుత్వంపై వత్తిడి చేయడం జరిగింది. అయినా 2020 లో కేంద్ర ప్రభుత్వం చట్టబద్దం చేసిన నాలుగు కోడ్ లలో ఎక్కడా వ్యవసాయ రంగ కార్మికుల ప్రస్తావన లేదు.

అసలు ఈ కోడ్ లో ఏముందో ఎవరెవరికి, ఏయే చట్టబద్ద ప్రయోజనాలు వున్నాయో? అవి అసంఘటిత కార్మికులకు అందడానికి ప్రభూత్వాలు చేయ వలసిన ఏర్పాట్లు ఏమిటి? అనే విషయాలు ఈ చిన్న పుస్తకం లో ప్రజల ముందు వుంచడం జరిగింది.

**ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ - APVVU**

# బుక్‌లెట్

## సాంఘిక భద్రతా కోడ్-2020 (Social Security Code 2020)

### విషయ సూచిక

(1). ఉపోద్ఘాతము
(2). సాంఘిక భద్రత యొక్క ప్రాధాన్యత.
(3). సాంఘిక భద్రత ఉద్దేశాలు, రక్షణ మరియు రాజ్యాంగ బద్ధ కమిషన్ యొక్క నిబద్ధత.
(4). కోడ్ యొక్క విస్తృతి, దరఖాస్తు విధానం, కోడ్ అమలు ప్రారంభించుట గురించి. (5). ముఖ్యమైన నిర్వచనాలు.
(6). కోడ్ ను అమలు చేసే అధికార వ్యవస్థలు.
(7). అసంఘటిత కార్మికులు, గిగ్ (కొరియర్ సర్వీస్ మొ.) వర్కర్స్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్ల (వీధి వ్యాపారులు, వీదిలు వృత్తి పనివారు) కోసం సాంఘిక భద్రతా పథకాలు రూపొందించడంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల యొక్క విస్తృత అధికారాలు.
(8).అసంఘటిత కార్మికులు,గిగ్ వర్కర్స్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్ల కోసం సాంఘిక భద్రతా పథకాలు.
(9). అసంఘటిత కార్మికులు,గిగ్ వర్కర్స్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్స్ కోసం సాంఘిక భద్రతా నిధి ఏర్పాటు. (Sec141)
(10). అసంఘటిత కార్మికులు,గిగ్ వర్కర్లను, ప్లాట్‌ఫామ్ వర్కర్లను గుర్తించి పేర్లు నమోదు చేయడం (Sec 113 )
(11). బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ పతకాలు. (Sec 7 (6))
(12). బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల కోసం సాంఘిక భద్రతా ఫండ్ ఏర్పాటు.
(13). బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికులను గుర్తించి నమోదు చేయడం.
(14). అంటువ్యాధులు, మహమ్మారుల ప్రభలినప్పుడు వాటిని ఎదుర్కొనే సందర్భంలో తప్పనిసరి సాంఘిక భద్రతా మరియు రక్షణ.
(15). నిధుల నిర్వహణ మరియు ఖాతాలు
(16). ఎదురయ్యే సవాళ్ళు.(17). నాస్ (NASS) మరియు నాస్ సభ్యులు గురించి.

## (1). ఉపోద్ఘాతము.

దశాబ్దాల తరబడి పలు సంస్థల నేతృత్వంలో ఇండియాలో లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికులు సాంఘిక భద్రత ప్రయోజనాలను నిర్దిష్ట స్థాయిలో పొందడం కొరకు చేస్తున్న చేస్తున్న పోరాటాలను కార్మిక ప్రయోజనాల ఉద్యమాలుగా చూడాలి.

వాటిలో - సెల్ఫ్ ఎంప్లాయిడ్ ఉమెన్స్ అసోసియేషన్(SEWA); నేషనల్ సెంటర్ ఫర్ లేబర్ (NCL); తమిళ నాడు కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్; తమిళ నాడు అగ్రికల్చరల్ వర్కర్స్ యూనియన్; కర్ణాటక నిర్మాణ కార్మికుల సంఘం; కేంద్ర చట్టాల కోసం జాతీయ ప్రచార కమిటీ National Campaign Committee for Central Legislations (NCCCL); మరియు మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో అసంఘటిత కార్మికుల ప్రయోజనాల కోసం పనిచేసే సంస్థలు వున్నాయి.

వాస్తవానికి ఈ ఉద్యమం నాలుగు దశాబ్దాలకు పైగా చరిత్రను కలిగి ఉంది మరియు చాలా బలమైన దృక్పథం తో నేటికీ సజీవంగా ఉంది. ఇది నిరంతర పోరాట ప్రక్రియ. ఈ సంస్థలన్నీ కలిసి జాతీయ స్థాయిలో ఒక నెట్ వర్క్ గా ఏర్పడ్డాయి. అదే National Alliance for social Security (NASS) నేషనల్ అలియన్స్ ఫర్ సోషల్ సెక్యూరిటీ (నాస్).

ఈ కొత్త సాంఘిక భద్రతా కోడ్- 2020 **(Social Security Code 2020)** అని పిలువబడే చట్టం ఇప్పటికే కేంద్రం అమలు చేస్తున్న తొమ్మిది సాంఘిక భద్రత మరియు సంక్షేమ చట్టాల సమ్మేళనం.

అవి -

1.ఉద్యోగుల నష్ట పరిహార చట్టం, 1923(the Employees' Compensation Act, 1923);

2.ఉద్యోగుల రాష్ట్ర బీమా చట్టం, 1948 (the Employees' State Insurance Act, 1948);

3.ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ మరియు ఇతర నిబంధనల చట్టం 1952(the Employees' Provident Fund and Miscellaneous Provisions Act, 1952);

4.ఉపాధి మార్పిడి (ఖాళీల యొక్క తప్పనిసరి నోటిఫికేషన్) చట్టం1959 (the Employment Exchanges (Compulsory Notification of vacancies) Act, 1959);

5.ప్రసూతి ప్రయోజన చట్టం 1961(the Maternity Benefit Act, 1961);

6.గ్రాట్యుటీ చట్టం చెల్లింపు1972 (the Payment of Gratuity Act, 1972);

7.సినీ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ చట్టం198(the Cine Workers Welfare Fund Act, 1981);

8.భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం (the Building and Other Construction Workers Welfare Cess Act, 1996);

9. అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రతా చట్టం (Unorganized Workers Social Security Act, 2008).

## వీటిని రద్దు పరిచి కొత్తగా ఒక కొత్త "సాంఘిక భద్రతా కోడ్" ను తీసుకు రావడం జరిగింది.

దేశంలో కార్మిక చట్టాల అమలు నేపథ్యం వెనుక ఎల్లప్పుడూ ఒక బలమైన కార్మిక ఉద్యమం ఉందనే వాస్తవాన్ని గ్రహించాలి. కానీ దురదృష్టవశాత్తు ప్రస్తుతం సామాజిక భద్రతా కోడ్ చట్టం 2020 (Social Security Code, 2020) లో ఈ కార్మిక ఉద్యమ పాత్ర లేదు.

ఈ సందర్భంలో మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే, అసంఘటిత కార్మికుల కోసం రూపొందించిన సంక్షేమ పథకాల ద్వారా సామాజిక భద్రతా రక్షణ ప్రయోజనాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రాల గురించి,ఆయా చట్టాల గురించి ఈ కోడ్ మౌనం వహించింది.

అందులో ప్రధానంగా - మహారాష్ట్ర మాథడి, హమాల్ మరియు ఇతర మాన్యువల్ వర్కర్స్ (ఉపాధి మరియు సంక్షేమ నియంత్రణ) చట్టం 1969;

మహారాష్ట్ర ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ (ఉపాధి మరియు సంక్షేమ నియంత్రణ) చట్టం,1984;

కేరళ వ్యవసాయ కార్మికుల చట్టం 1974.;

కేరళ హెడ్ లోడ్ వర్కర్స్ చట్టం,1978 ;

తమిళ నాడు మాన్యువల్ వర్కర్స్ (ఉపాధి నియంత్రణ మరియు పని యొక్క షరతులు) చట్టం,1982 ;

త్రిపుర వ్యవసాయ కార్మికుల చట్టం, 1984

మధ్య ప్రదేశ్ అసంఘటిత వర్కర్స్ వెల్ఫేర్ యాక్ట్, 2003 వున్నాయి.

ఇంకా జాలిపడే వాస్తవం ఏమిటంటే ఈ ప్రక్రియలో, కేంద్రం అమలు చేస్తున్న అనేక రంగాల నిర్దిష్ట సంక్షేమ మరియు సామాజిక భద్రతా చట్టాల జోలికి పోలేదు.

వాటిలో .....

-మైకా వర్కర్స్ వెల్ఫేర్ చట్టం, 1946;

-డాక్ వర్కర్స్ (ఉపాధి నియంత్రణ) చట్టం, 1948;

-వ్యక్తిగత గాయాలు (అత్యవసర నిబంధనలు) చట్టం, *1962;*
-వ్యక్తిగత గాయాలు (పరిహారం భీమా) చట్టం, *1963;*
-సున్నపురాయి మరియు డోలమైట్ మైన్స్ లేబర్ వెల్ఫేర్ ఫండ్ చట్టం, *1972;*
-ఐరన్ ఒర్ మైన్స్, మాంగనీస్ మైన్స్ మరియు క్రోమో ఒర్ మైన్స్ లేబర్ వెల్ఫేర్ సెస్ యాక్ట్, *1976;*
-మరియు బీడి వర్కర్స్ వెల్ఫేర్ చట్టము.

**ఈవిరుద్ధమైన పరిస్థితుల మధ్య కోడ్ యొక్క సుదీర్ఘ శీర్షిక.**

"వ్యవస్థీకృత మరియు అసంఘటిత లేదా మరే ఇతర రంగాలలోని ఉద్యోగులు
మరియు కార్మికులందరికీ సాంఘిక భద్రతను కల్పించే లక్ష్యంతో
చట్టాలను సవరించడానికి మరియు సంఘటితం చేయడానికి ఇది ఒక చట్టం"

**సాంఘిక భద్రతా కోడ్2020 యొక్క పరిధిని గమనిస్తే పై శీర్షికకు న్యాయం చేకూర్చడం ప్రభుత్వానికి అసంభవమనిపిస్తుంది**

## *(2). సాంఘిక భద్రతా పరిరక్షణ ఉద్దేశాలు, మరియు రాజ్యాంగ బద్ధమైన నిబద్ధతలు.*

నిర్దిష్ట ప్రమాణాలతో రూపొందించిన సాంఘిక భద్రతా పతకాలు దేశంలోని మొత్తం కార్మికుల యొక్క ఆర్థికాభివృద్ధిని పెంచడానికి, పారిశ్రామిక విస్తరణకు దోహద పడుతుంది. సాంఘిక భద్రత అనేది సంక్షేమ రాజ్య నిర్మాణంపై ఆధారపడిన మూల స్తంభాలలో ఒకటి. సాంఘిక భద్రత ద్వారా, ప్రతి పౌరుడిని నిర్ధిష్ట జీవన ప్రమాణాల స్థాయిలో ఉంచడానికి రాజ్యం కృషిచేస్తుంది. కార్మికులు ఎలాంటి ఇబ్బందులకూ గురికాకుండా ఒక ప్రత్యేక సంస్థ ద్వారా ప్రభుత్వం సంక్షేమ పతకాలను అమలు చేస్తుంది. కొద్ది సంపాదనతో జీవించే కార్మికులు అకస్మాత్తుగా వచ్చే ప్రమాదాలనూ,ఇబ్బందులను (అవసరాలను) ఎదుర్కొనే సామర్థ్యం వుండదు. అలాంటి సమయాల్లో కార్మికులు తమ ఆదాయం పడిపోయినప్పుడు పొందే మనోవేదనను ఈ సంక్షేమ కార్యక్రమాలు ఉపశమనం కలిగిస్తాయి. కోట్లాది మంది అసంఘటిత కార్మికులకు కనీస స్థాయిలో సాంఘిక భద్రతా ప్రయోజనాలకు రక్షణ కల్పించడం అనేది మన దేశ రాజ్యాంగంలో 'సామాజిక-ఆర్థిక సమానత్వం' మరియు 'సామాజిక న్యాయం' అనే లక్ష్యాల సాధనకు పొందుపరచబడింది. దేశంలోని అసంఘటిత కార్మికులు ఇప్పటికే ఏడు దశాబ్దాలుగా మన రాజ్యాంగంలో పొందుపరచబడిన ఈ పునాది లక్ష్యాన్ని కోల్పోయారు. ఈ అన్యాయాన్ని ఇకపై వేచి భరిస్తూ ఉండలేరు, సహించలేరు

దేశంలోని అసంఘటిత కార్మికులు ఈ రక్షణను కేవలం 'చట్టపరమైన హక్కు' గా మాత్రమె కాకుండా 'రాజ్యాంగ హక్కు' గా పేర్కొనాలి. ఈ హక్కును తప్పనిసరిగా ఆర్టికల్ *21* యొక్క పరిధిలోకి వచ్చే 'ప్రాథమిక హక్కు' గా చూడాలి. మన రాజ్యాంగంలోని ఆర్టికల్ *21* లో పేర్కొన్న విధంగా 'సామాజిక భద్రత రక్షణ' హక్కు 'జీవించే హక్కు' లో అంతర్భాగం. మన రాజ్యాంగంలో పొందుపరచబడిన ఈ 'సామాజిక-ఆర్థిక హక్కు' సాధించడానికి 'సామూహిక శక్తిగా' మన గొంతును పెంచుదాము.

ఈ రోజు మనకు కావలసినడి ఏమిటంటే సదరు సాంఘిక భద్రతా కోడ్ అని చెప్పబడే చట్టం ద్వారా ఒక నిర్దిష్టమైన సాంఘిక భద్రతా పరిరక్షణ. అందుకు ఈ కోడ్ అమలులో ప్రభుత్వ విధానాలు ప్రామాణికమైన లక్ష్యాలతో నిర్మానాత్మకమైనది గానూ, ఖచ్చితమనదిగానూ వుండాలి.

## *(3).* ఈ కోడ్ అమలు పరిధి, దరఖాస్తు మార్గ దర్శకాలూ మరియు అభివృద్ధి కొరకు సిఫార్సులు.

కోడ్ యొక్క సెక్షన్ *1 (2)* ఇది మొత్తం భారతదేశానికి విస్తరించిందని చెప్తుంది.కోడ్ యొక్క సెక్షన్ *1 (3)* కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్‌లో నోటిఫికేషన్ ద్వారా నియమించబడిన తేదీ నుండి అమలులోకి వస్తుందని చెప్తుంది. ఈ కోడ్ యొక్క వివిధ నిబంధనల కోసం వేర్వేరు తేదీలను నియమించవచ్చు మరియు ఈ కోడ్ ప్రారంభానికి సంబంధించిన ఏదైనా నిబంధనలోని ఏదైనా సూచన ఆ నిబంధన అమలులోకి రావడానికి సూచనగా భావించబడుతుంది.

ఈ కోడ్ రాష్ట్రాల పరిధిలో ప్రారంభించడం గురించి ప్రస్తావించలేదు. అయితే ఈ కోడ్ కింద ఉన్న రాష్ట్రాలు తగిన నియమాలను రూపొందించడంలో వాటి పాత్ర గురించి ప్రత్యేక సూచన చేస్తుంది. సూచన: ఉద్యమాల (సంస్థల) యొక్క లక్ష్యం ఈ కోడ్ అమలులోనూ , తత్సంబంధ నియమాలు రూపొందించడంలోనూ తమ పాత్ర తప్పనిసరిగా నిర్వర్తించాలి.

## *(4).* కీ (ప్రధాన) నిర్వచనాలు.

*సాంఘిక భద్రతా కోడ్ లో ఉన్న ముఖ్యమైన నిర్వచనాలు:*

*(i)* 'బిల్డింగ్ వర్కర్' (సెక్షన్. *2 (7)*)

*(ii)* " గిగ్ వర్కర్ '(సెక్షన్. *2 (35)*

(iii) 'గృహ ఆధారిత కార్మికుడు' (సెక్షన్. 2 (36)

(iv) 'ప్లాట్‌ఫారమ్ వర్క్' (సెక. 2 (60))

(v) 'ప్లాట్‌ఫారమ్ వర్కర్' (సెక్షన్. 2 (61))

(vi) 'స్వయం ఉపాధి కార్మికుడు' (సెక్షన్. 2 (75))

(vii) 'సామాజిక భద్రత' (సెక్షన్ 2 (78))

(viii) 'అసంఘటిత రంగం' (సెక్షన్ 2 (85))

(ix) 'అసంఘటిత కార్మికుడు' (సెక్షన్ 2 (86))

(x) 'వేతన కార్మికుడు' (సెక్షన్. 2 (90))

అసంఘటిత రంగంలోని ఈ క్రింది కార్మికులకు ఈ కోడ్ అంతర్లీనంగా నిర్దేశించబడిన ప్రయోజనాలను అందిస్తుంది.

**(i) బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికులు;**

**(ii) అసంఘటిత కార్మికులు;**

**(iii) గిగ్ వర్కర్స్; మరియు**

**(iv) వీధి వ్యాపారులు (కార్మికుల**

ఈ నాలుగు వర్గాల కార్మికులలో, మూడు రకాల కార్మికులు, (i) బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికులు; (ii) గిగ్ వర్కర్స్; మరియు (iii) ప్లాట్‌ఫారమ్ వర్కర్స్ సెక్టార్ లేదా నిర్దిష్ట కేటగిరీ కిందకు వస్తారు. ఏదేమైనా, 'అసంఘటిత కార్మికుడు' అనే పదం సెక్టార్ స్పెసిఫిక్ లేదా స్పెసిఫిక్ కేటగిరీకి భిన్నంగా విస్తృత కేటగిరీ కిందకు వస్తుంది.

ఈ కోడ్ అర్థంలో 'అసంఘటిత కార్మికుడు' ఎవరు? సెక్షన్ 2 (86) 'అసంఘటిత కార్మికుడు' అంటే –

**'ఇంటి వద్దే పని చేసి సంపాదించుకునే (గృహ ఆధారిత) కార్మికుడు, స్వయం ఉపాధి కార్మికుడు లేదా అసంఘటిత రంగంలోని వేతన కార్మికుడు మరియు వ్యవస్థీకృత రంగంలోని ఒక కార్మికుడు అయి ఉంటారు, వారు పారిశ్రామిక వివాదాల చట్టం, 1947 లేదా ఈ కోడ్‌లోని అధ్యాయాలు III నుండి VII వరకు కవర్ చేయబడరు'**

సెక్షన్ 2 (85) కింద 'అసంఘటిత రంగం' అంటే వ్యక్తులు లేదా స్వయం ఉపాధి కార్మికుల యొక్క యాజమాన్యం వస్తువుల ఉత్పత్తి లేదా విక్రయాలలో నిమగ్నమై లేదా ఏదైనా సేవను అందించడం, మరియు ఒక సంస్థ కార్మికులను నియమించిన చోట, **కార్మికుల సంఖ్య పది కంటే తక్కువ ఉండాలి..**

ఈ నిర్వచనం ప్రకారం 11 నుంచి 19 మంది కార్మికులు పనిచేసే మరియు యంత్ర సహాయం లేకుండా నడుస్తున్న ఒక సంస్థ 'అసంఘటిత రంగం' కాదు.(కోడ్ 2 (32) ప్రకారం 'ఫ్యాక్టరీ' నిర్వచనాన్ని చూడండి).

'ఎంటర్‌ప్రైజ్' అనే పదం ఈ కోడ్‌లో నిర్వచించబడలేదు.

సెక్షన్ 2 (90) కింద 'వేతన కార్మికుడు' అంటే అసంఘటిత రంగంలో వేతనాల కోసం ఉద్యోగి, నేరుగా యజమాని లేదా ఏదైనా కాంట్రాక్టర్ ద్వారా, పని ప్రదేశంతో సంబంధం లేకుండా, ప్రత్యేకంగా ఒక యజమాని లేదా ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది యజమానులు, నగదు రూపంలోవేతనం పొందడం లేదా ఇంటివద్దే పనిచేసి సంపాదించుకునే (గృహ ఆధారిత) కార్మికుడు, లేదా తాత్కాలిక లేదా క్యాజువల్ వర్కర్, లేదా వలస కార్మికుడు, లేదా ఒకే చోట కొంత మంది కలిసి పనిచేసే కార్మికులు, నెలవారీ వేతనంతో పొందే వారు.

**ఈ నిర్వచనంలో పదికి మించని వ్యవసాయ కార్యకలాపాలతో సహా తోటలలో పనిచేసే కార్మికులు ఉన్నారు .**

**దీని ప్రకారం యజమాని ద్వారా నియమించబడిన 'వ్యవసాయ కార్మికుల' సంఖ్య 10 కంటే ఎక్కువగా ఉంటే, కోడ్ వర్తించదు.**

సెకను. 2 (35) 'గిగ్ వర్కర్' అని నిర్వచిస్తుంది-అంటే పని చేసే వ్యక్తి లేదా పని ఏర్పాటులో పాల్గొనడం మరియు సాంప్రదాయ 'యజమాని-ఉద్యోగి' సంబంధానికి వెలుపల అలాంటి కార్యకలాపాల నుండి సంపాదించే వ్యక్తి.

(కోడ్ 'గిగ్ వర్క్' ని నిర్వచించలేదు)

సెకను. 2 (61) 'ప్లాట్‌ఫారమ్ వర్కర్' అని నిర్వచిస్తుంది - అంటే ప్లాట్‌ఫారమ్ పైన స్వయంగా కానీ, వేతనం తో కానీ పనిలో నిమగ్నమైన లేదా స్వయంగా సంపాదన కోసం వ్యాపారం లేదా ఇతరత్రా పని చేసే వ్యక్తి;

సెక్షన్. 2 (60) కింద 'ప్లాట్‌ఫారమ్ వర్క్' అంటే సాంప్రదాయ యజమాని-ఉద్యోగి సంబంధానికి వెలుపల పని ఏర్పాటు, దీనిలో సంస్థలు లేదా వ్యక్తులు నిర్దిష్ట సమస్యలను పరిష్కరించడానికి లేదా నిర్దిష్ట సేవలు లేదా అలాంటి ఇతర కార్యకలాపాలను అందించడానికి ఇతర సంస్థలు లేదా వ్యక్తులను యాక్సెస్ చేయడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగిస్తారు. ఇది కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలియజేయబడుతుంది.

ఖచ్చితంగా ప్లాట్‌ఫారమ్ పని కాంట్రాక్ట్ ప్రాతిపదికన 'నైపుణ్యం లేదా ప్రత్యేక పని' కేటగిరీ కింద వస్తుంది మరియు 'దోపిడీకి' గురి కాకుండా మెరుగైన లేదా అధిక స్థాయిలో ఆదాయాలు ఉంటాయి.'

సెకను. 2 (78) 'సామాజిక భద్రత' ని నిర్వచిస్తుంది - అంటే క్రింద తెలిపిన వారికి రక్షణ కల్పించే చర్యలు

*(i)* ఉద్యోగులు;

*(ii)* అసంఘటిత కార్మికులు;

*(iii)* గిగ్ వర్కర్స్; మరియు

*(iv)* ప్లాట్‌ఫాం (వీధి వ్యాపారులు లేదా ఇతర ఆదాయ వృత్తి) కార్మికులు.

ఆరోగ్య సంరక్షణకు ప్రయోజనం నిర్ధారించడానికి మరియు ఆదాయ భద్రతను అందించడానికి, ప్రత్యేకించి వృద్ధాప్యం, నిరుద్యోగం, అనారోగ్యం, పనిలో గాయం (ప్రమాదాలు), ప్రసూతి లేదా సంపాదించే వారిని కోల్పోయిన సందర్భాలలో వారికి అందించిన హక్కు మరియు ఈ కోడ్ కింద రూపొందించబడిన పథకాల ద్వారా వుంటాయి.

*గమనిక: భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికులు 'సాంఘిక భద్రత' అనే పదం కంటే విస్తృతమైన 'సంక్షేమ' ప్రయోజనాలను అందించిన దృష్ట్యా ఈ నిర్వచనం ప్రకారం ' సాంఘిక భద్రత' రక్షణ నుండి మినహాయించబడ్డారు.*

**"సంక్షేమం" అనేది "సామాజిక భద్రత" అనే అంశంలో ఇమిడి వుంద**

## *(5).* కోడ్ ను అమలు చేసే అధికార వ్యవస్థలు.

కోడ్ దాని సమర్థవంతమైన అమలు కోసం కింది అధికారులను నియమిస్తుంది.

| వ నెం | వివరాలు | అసంఘటిత కార్మికుల కోసం జాతీయ సామాజిక భద్రతా బోర్డు (సెక్షన్ 6 (2-7) (గిగ్ మరియు ప్లాట్ ఫాం వర్కర్స్ కోసం నేషనల్ ఎస్ ఎస్ బోర్డు - సెకన్ 114 (6) | అసంఘటిత కార్మికుల కోసం రాష్ట్ర సామాజిక భద్రతా బోర్డు (సెక సెక్షన్ . 6. (9-15) | స్టేట్ బిల్డింగ్ మరియు ఇతర కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డ్ (సెక సెక్షన్ . 7 (1-6) |
|---|---|---|---|---|
| *1.* | కోడ్ క్రింద రాజ్యాంగ అధికారం | సెకను. 6 కేంద్ర ప్రభుత్వం | సెకన్ 6 (9) కింద రాష్ట్ర ప్రభుత్వం. | సెకన్ 7 కింద రాష్ట్ర ప్రభుత్వం. |
| *2.* | కూర్పు యొక్క స్వభావం | **Multipartite** (సెక 6 (2)) | **Multipartite** (సెక 6 (10)) | రాష్ట్రం రూపొందించాల్సిన సంబంధిత |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | నిబంధనల ప్రకారం పేర్కొనవలసిన అవసరం ఉంది Sec చూడండి. 7 (3) (ఇప్పటికే ఉన్న చాలా రాష్ట్రాల్లో |
| 3. | అధికారాలు మరియు విధులు | అసంఘటిత కార్మికులు, గిగ్ వర్కర్లు మరియు ప్లాట్ ఫాం కార్మికుల యొక్క వివిధ విభాగాలకు తగిన పథకాలను రూపొందించడానికి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడం; | అసంఘటిత రంగ కార్మికుల యొక్క వివిధ విభాగాలకు తగిన పథకాలను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడం మరణం మరియు వైకల్యం ప్రయోజనాలను అందించడం; | 60 సంవత్సరాల తరువాత లబ్ధిదారులకు పెన్షన్ చెల్లింపు |
| | | (i) కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ పథకాలను పర్యవేక్షించడం; మరియు | (ii) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అసంఘటిత కార్మికుల కోసం ఇటువంటి సాంఘిక సంక్షేమ పథకాలను పర్యవేక్షించడం; మరియు | లబ్ధిదారుల సమూహ బీమా పథకానికి ప్రీమియం చెల్లింపు. లబ్ధిదారుల పిల్లలకు విద్యా పథకాలను రూపొందించడం |
| | | (iii) రాష్ట్ర స్థాయిలో రికార్డ్ కీపింగ్ విధులను సమీక్షించడానికి | (iv) అసంఘటిత కార్మికులకు రిజిస్ట్రేషన్ పురోగతి మరియు కార్డుల జారీని సమీక్షించడం | లబ్ధిదారులు మరియు ఆధారపడినవారి ప్రధాన రోగాలకు వైద్య ఖర్చులు అందించడం<br><br>లబ్ధిదారులకు ప్రసూతి ప్రయోజనం |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | చెల్లించడం<br><br>నైపుణ్య అభివృద్ధి పథకాలను అందించడం<br><br>రవాణా వసతి కల్పించడం<br><br>సంక్షేమ చర్యల సదుపాయం మరియు మెరుగుదల |

**అసంఘటిత కార్మికులు, గిగ్ వర్కర్స్ మరియు ప్లాట్ ఫాం వర్కర్స్ కు సెక *109 (1) (2)* సామాజిక భద్రత కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక అధికారాలు. *114)***

అసంఘటిత కార్మికులు, గిగ్ వర్కర్స్ మరియు ప్లాట్ ఫాం వర్కర్స్ కోసం ప్రత్యేకమైన పథకాలను రూపొందించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ కోడ్ ప్రత్యేక అధికారాలను అందిస్తుంది. అసంఘటిత కార్మికుల కోసం జాతీయ మరియు రాష్ట్ర సామాజిక భద్రతా బోర్డులు, సామాజిక భద్రతా అధికారులు చేయాల్సిన ఏవైనా సిఫారసులకు ఈ అధికారం ప్రత్యేకమైనది.

ఈ సందర్భంలో, సెక్షన్ *6* కింద సామాజిక భద్రతా పథకాలకు సంబంధించి జాతీయ మరియు రాష్ట్ర సామాజిక భద్రతా బోర్డులు చేసిన సిఫార్సులు కేంద్ర

మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాల్సిన సామాజిక భద్రతా పథకాలకు అనుబంధంగా చూడాలి. ఈ అంశాన్ని విస్మరించకూడదు.

## (6). అసంఘటిత రంగ కార్మికులు,గిగ్ వర్కర్లు, వీధి వ్యాపారులు UNORGANIZED WORKERS, GIG WORKERS AND PLATFORM WORKERSకోసం సామాజిక భద్రత పథకాలు.

| S.No. | పథకం యొక్క ఫ్రేమ్ మరియు పరిధికి అధికారం | అసంఘటిత కార్మికుల కోసం పథకాలు | గిగ్ వర్కర్స్(కొరియర్ బాయ్. మొ ) కోసం పథకాలు | ప్లాట్ ఫాం వర్కర్స్( వీధి వ్యాపారులు,) కోసం పథకాలు |
|---|---|---|---|---|
| 1. | కేంద్ర ప్రభుత్వం సెక. 109 (1) | (ఎ) మరణం మరియు వైకల్యం (బి) ఆరోగ్యం మరియు ప్రసూతి ప్రయోజనాలు; (సి) వృద్ధాప్య భద్రత, (డి) విద్య; మరియు (ఇ) కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఇతర ప్రయోజనాలు | (ఎ) మరణం మరియు వైకల్యం కవర్; (బి) ప్రమాద బీమా; (సి) ఆరోగ్యం మరియు ప్రసూతి ప్రయోజనాలు; (డి) వృద్ధాప్య భద్రత (ఇ) క్రొన్నె; మరియు (ఎఫ్) కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఇతర ప్రయోజనాలు | (ఎ) మరణం, మరియు వైకల్యం కవర్; (బి) ప్రమాద బీమా; (సి) ఆరోగ్యం మరియు ప్రసూతి ప్రయోజనాలు; (డి) వృద్ధాప్య భద్రత (ఇ)సంరక్షణ ; మరియు (ఎఫ్) కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఇతర ప్రయోజనాలు |
| 2. | పథకం యొక్క పరిధి | ఇటువంటి పథకం కూడా అందించాలి:<br><br>పథకం యొక్క పరిధి;<br><br>పథకాన్ని అమలు చేయడానికి అధికారం;<br><br>పథకం యొక్క లబ్ధిదారులు;<br><br>పథకం యొక్క వనరులు;<br><br>పథకాన్ని అమలు చేయడానికి ఏజెన్సీలు;<br><br>మనోవేదనల పరిష్కార మార్గాలు ; మరియు<br><br>ఏదైనా ఇతర సంబంధిత | రూపొందించిన పథకం కూడా అందిస్తుంది:<br><br>-అటువంటి పథకాన్ని నిర్వహించాల్సిన విధానం;<br><br>పథకాన్ని అమలు చేయడానికి ఏజెన్సీ;<br><br>పథకంలో అగ్రిగేటర్ల పాత్ర; మరియు<br><br>పథకాల నిధుల వనరులు | రూపొందించిన పథకం కూడా అందిస్తుంది:<br><br>-అటువంటి పథకాన్ని నిర్వహించాల్సిన విధానం;<br><br>పథకాన్ని అమలు చేయడానికి ఏజెన్సీ; పథకంలో అగ్రిగేటర్ల పాత్ర; మరియు<br><br>పథకాల నిధుల వనరులు |

| | | | | |
|---|---|---|---|---|
| | | విషయం. | | |
| 3. | ఇటువంటి పథకాలకు నిధుల వనరులు సెక. 109 (3) | (ఎ) కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిధులు సమకూరుస్తుంది; లేదా (బి) కేంద్ర ప్రభుత్వం మరియు కొంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది; లేదా (సి) కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా నిధులు సమకూరుస్తుంది, కొంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది మరియు పథకం యొక్క లబ్ధిదారుల నుండి లేదా పథకంలో పేర్కొన్న విధంగా యజమానుల ద్వారా కొంతవరకు నిధులు సమకూరుస్తుంది; లేదా (డి) కంపెనీల చట్టం, 2013 కింద కార్పొరేట్ సామాజిక బాధ్యతతో సహా ఏదైనా మూలం నుండి నిధులు సమకూరుతాయి లేదా పథకాలలో పేర్కొన్న ఇతర వనరులు | (ఎ) కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిధులు సమకూరుస్తుంది; లేదా (బి) కేంద్ర ప్రభుత్వం మరియు కొంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది; లేదా (సి) కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా నిధులు సమకూరుస్తుంది, కొంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది మరియు పథకం యొక్క లబ్ధిదారుల నుండి లేదా పథకంలో పేర్కొన్న విధంగా యజమానుల ద్వారా కొంతవరకు నిధులు సమకూరుస్తుంది; లేదా (డి) కంపెనీల చట్టం, 2013 కింద కార్పొరేట్ సామాజిక బాధ్యతతో సహా ఏదైనా మూలం నుండి నిధులు సమకూరుతాయి లేదా పథకాలలో పేర్కొన్న ఇతర వనరులు | (ఎ) కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిధులు సమకూరుస్తుంది; లేదా (బి) కేంద్ర ప్రభుత్వం మరియు కొంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది; లేదా (సి) కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా నిధులు సమకూరుస్తుంది, కొంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది మరియు పథకం యొక్క లబ్ధిదారుల నుండి లేదా పథకంలో పేర్కొన్న విధంగా యజమానుల ద్వారా కొంతవరకు నిధులు సమకూరుస్తుంది; లేదా (డి) కంపెనీల చట్టం, 2013 కింద కార్పొరేట్ సామాజిక బాధ్యతతో సహా ఏదైనా మూలం నుండి నిధులు సమకూరుతాయి లేదా పథకాలలో పేర్కొన్న ఇతర వనరులు |
| 4. | రాష్ట్ర ప్రభుత్వం (సెక. 109 (2)) ఈ పథకాలు సబ్ కింద కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలకు అదనంగా ఉన్నాయి. సెక. (1) | రాష్ట్ర ప్రభుత్వం (సెక. 109 (2)) ఈ పథకాలు సబ్ కింద కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలకు అదనంగా ఉన్నాయి. సెక. (1) | | |
| | | | | |

| | | | | |
|---|---|---|---|---|
| | రాష్ట్ర నిధుల వనరులు పథకాలను ప్రారంభించాయి | (ఎ) రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిధులు సమకూరుస్తుంది; లేదా<br><br>(బి) పాక్షికంగా రాష్ట్రం ద్వారా నిధులు సమకూరుతాయి మరియు కొంతవరకు లబ్దిదారులు లేదా యజమానుల నుండి అందించబడినవి; లేదా<br><br>(సి) సూచించిన విధంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధితో సహా మూలం నుండి నిధులు సమకూరుతాయి; మరియు<br><br>(డి) ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందవచ్చు. | | |

## (7). అసంఘటిత కార్మికులు, వీధి వ్యాపారులు, కొరియర్ సేవా కార్మికులు కోసనం నిధుల ఏర్పాటు.

సెకన్ 141 (1) కింద ఉన్న కేంద్ర ప్రభుత్వం అసంఘటిత కార్మికులు, గిగ్ (కొరియర్ బాయ్లాంటి ) కార్మికులు మరియు ప్లాట్ ఫాం (వీధి వ్యాపారుల/ వీధుల్లో ఏదైనా వృత్తి ప) కార్మికుల సామాజిక భద్రత, సంక్షేమం కోసం సామాజిక భద్రతా నిధిని ఏర్పాటు చేస్తుంది. ఇటువంటి ఫండ్ కింది వనరులను కలిగి ఉంటుంది:

(ఎ) సెక్షన్ 109 కింద ఫండ్ స్వీకరించ బడుతుంది / ఏర్పాటు చేయ బడుతుంది.

(బి) సెక్షన్ 114 కింద ఫండ్ స్వీకరించ బడుతుంది / ఏర్పాటు చేయ బడుతుంది.

(సి) ఈ కోడ్ క్రింద సంబంధిత నిబంధనల ఉల్లంఘనలకు జరిమానాలు విధిస్తారు.

## (8).సెక్షన్113: అసంఘటిత కార్మికులు, గిగ్వర్కర్లు,వీధి వ్యాపారాలు(కార్మికులు), సాంఘిక భద్రతా పథకాల హక్కుదారులుగా ఈ కోడ్ క్రింద పేనమోదు చేసుకోవడం

*(i)*. అసంఘటితకార్మికులు, గిగ్ వర్కర్ మరియు ప్లాట్ ఫాం వర్కర్ యొక్క పేర్ల నమోదు - అర్హతకు సంబందించిన షరతులు

(ఎ) కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా *16* సంవత్సరాలు వయస్సు పూర్తి చేసి ఉండాలి;

(బి) కేంద్ర ప్రభుత్వం సూచించిన సమాచారాన్ని కలిగి ఉన్న స్వీయ-ప్రకటన ఫారమ్ ను పూరించి ఇవ్వాలి.

*(ii)* అర్హత గల ప్రతి అసంఘటిత కార్మికుడు, గిగ్ వర్కర్ మరియు ప్లాట్ ఫాం వర్కర్ ఒక దరఖాస్తు ఫారమ్, ఆధార్ కార్డ్ యొక్క కాపీ మరియు ఇతర పత్రాలను కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా ఇవ్వాలి.(సెక్షణ *142(1)* చూడండి).

*(iii)* కేంద్ర ప్రభుత్వం సూచించిన మరియు అవకాశం ఇచ్చిన విధంగా కార్మికుడు ఆన్ లైన్ లో స్వీయ-రిజిస్టర్ చేసుకోవచ్చు.

*(iv)* రిజిస్ట్రేషన్ ఫార్మాలిటీలు పూర్తయిన తరువాత, రిజిస్టర్డ్ వర్కర్ కు ప్రత్యేక సంఖ్య ఇవ్వబడుతుంది; మరియు

*(v)* రిజిస్టర్డ్ వర్కర్ సంబంధిత పథకాల కింద ప్రయోజనాలను పొందటానికి అర్హులు.

## (9). బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల కోసం వెల్ఫేర్ పథకాలు (SEC 7 (6)

ఈ భాగం స్పష్టత కోసం పునరావృతమవుతుంది

సెక్షన్ *7* ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం "బిల్డింగ్ మరియు ఇతర కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డ్" అని పిలువబడే ఒక బోర్డును కలిగి ఉంటుంది మరియు బోర్డు ఈ క్రింది విధులను నిర్వహిస్తుంది, అవి

*(1)* మరణం మరియు వైకల్యం ప్రయోజనాలను అందించడం;

*(2) 60* సంవత్సరాల వయసు తరువాత కార్మికులకు పెన్షన్ చెల్లింపు;

*(3)* లబ్దిదారుల సమూహ బీమా పథకానికి ప్రీమియం చెల్లింపు;

*(4)* లబ్ధిదారుల పిల్లలకు విద్యా పథకాలను రూపొందించడం;

*(5)* లబ్దిదారులు మరియు ఆధారపడినవారి తీవ్రమైన జబ్బులకు వైద్య ఖర్చులు అందించడం;

*(6)* లబ్దిదారులకు ప్రసూతి ప్రయోజనం చెల్లించడం;

*(7)* నైపుణ్య పెంచుకొనే పథకాలను అందించడం;

*(8)* రవాణా వసతి కల్పించడం; మరియు

*(9)* సంక్షేమ చర్యల సదుపాయం మరియు మెరుగుదల..

## (10). బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల కోసం నిధుల ఏర్పాటు.

ఈ కోడ్ సెక్షన్ 100 ప్రకారం నిర్మాణ వ్యయంలో 2% చొప్పున సెస్ వసూలు చేయడం ద్వారా భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల 'సామాజిక భద్రత మరియు సంక్షేమ నిధి' ఏర్పాటు చేయబడుతుంది. (భూమి మినహాయించి, వర్కర్ కు అతని పనిలో మరియు పని సమయంలో జరిగిన గాయాలకు ఏదైనా పరిహారం చెల్లించినట్లయితే) కేంద్ర ప్రభుత్వం పేర్కొన్న విధంగా యజమాని ద్వారా అందించే ఏర్పాటు చేస్తుంది.
సంబంధిత స్థానిక అథారిటీ అటువంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వడానికి ముందు ఇటువంటి సెస్ విధించాలి మరియు అదే విధంగా భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలికి కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా జమ చేయాలి.

సెక్షన్ 108 (2) అటువంటి డిపాజిట్ చేసిన ఫండ్ ను "బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్' అని పిలుస్తారు మరియు కోడ్ యొక్క సెక్షన్ 7 (6) కింద ఖర్చులు చేయడానికి వీలు కల్పిస్తుంది (సామాజిక భద్రత మరియు సంక్షేమ పథకాల సదుపాయం కోసం).

## (11). భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల నమోదుకు ప్రయోజనం పొందుటకు అర్హతలు.

సెక్షన్ 106 ప్రకారం 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసిన, కానీ 60 సంవత్సరాల వయస్సు దాటని ప్రతి భవన నిర్మాణ కార్మికుడు - క్యాలెండర్ సంవత్సరానికి /నమోదు చేసుకోడానికి ముందు కనీసం 90 రోజులు నిర్మాణ కార్మికుడిగా పనిచేసిన వారు కోడ్ క్రింద లబ్ధిదారుడిగా నమోదు చేయబడతారు

### లబ్ధిదారుడిగా ప్రయోజనం కోల్పోవడం.

**ఈ కోడ్ సెక్షన్ 107 ప్రకారం ఒక కార్మికుడు లబ్ధిదారునిగా అర్హతను కోల్పోయే సందర్భము.**

(ఎ). అటువంటి లబ్ధిదారుడు సంవత్సరంలో కనీసం 90 రోజులు పని చేయకపోతే; లేదా
(బి). అటువంటి లబ్ధిదారుడు 60 సంవత్సరాల వయస్సు పూర్తి చేసి ఉంటే.

## (12). విపత్తులు, మహమ్మారి జబ్బులు లాంటి విపత్కర పరిస్తితుల్లో తప్పనిసరిగా చేపట్టే భద్రతా కార్యక్రమాలు.

మన దేశం COVID-19 మహమ్మారి వల్ల నిరంతర ముప్పును ఎదుర్కొంటోంది, ఇది దేశంలోని కోట్లాది మంది అసంఘటిత కార్మికుల జీవితాలు మరియు జీవనోపాధిపై వినాశకరమైన ప్రభావాన్ని సృష్టించింది. ఉపాధి మరియు ఆదాయపోయింది , ఏ పనీ చేయలేని పరిస్థితి , ప్రాణనష్టం మరియు తీవ్రమైన పేదరికం, ఆకలి మరియు నిస్సహాయత వంటి పరిస్థితి. ప్రాణనష్టం మరియు నిస్సహాయతను నివారించడానికి నిర్దిష్టమైన 'సామాజిక భద్రతా రక్షణ' అవసరం.

**నిధులు మరియు ఖాతాల యొక్క ప్రధానయత.**

జాతీయ సాంఘిక భద్రతా బోర్డు (గిగ్ మరియు ప్లాట్ ఫాం వర్కర్స్ బోర్డ్ తో సహా), 'స్టేట్ సోషియల్ సెక్యూరిటీ' బోర్డ్ మరియు 'స్టేట్ బిల్డింగ్ అండ్ ఆదర కనస్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డ్ - కోడ్ యొక్క సెక్షన్ 2 (79) కింద "సాంఘిక భద్రతా సంస్థలు" గా పిలువబడతాయి.

**సెక్షన్ 115 (1) ప్రకారం ప్రతి సాంఘిక భద్రతా సంస్థ దాని ఆదాయం మరియు వ్యయం యొక్క సరైన ఖాతాలను సూచించిన పద్ధతిలో నిర్వహించాలి.**

## (13). ఎదురయ్యే సవాళ్ళు.

(i) కేంద్ర ప్రభుత్వం సెక్షన్ 1 (3) జారీ చేయబోయే నోటిఫికేషన్ ద్వారా ఈ కోడ్ అమలు చేయడం మొదటి మరియు ప్రధాన పని. మరియు ఇది ఉద్యమం యొక్క అత్యంత కీలకమైన అంశంగా చూడాలి;

(ii) కోడ్ అమలు యొక్క ఇతర అంశాలను సులభతరం చేస్తుంది, అవి అసంఘటిత కార్మికులు, గిగ్ వర్కర్స్ మరియు ప్లాట్ ఫాం కార్మికులకు కేంద్ర ప్రభుత్వం తగిన సామాజిక భద్రతా పథకాలను రూపొందించడం;

(iii) కోడ్ యొక్క నిబంధనల ప్రకారం, అసంఘటిత కార్మికుల యొక్క మూడు వర్గాలకు సామాజిక భద్రత ప్రయోజనాల రక్షణ యొక్క స్థాయిని అందించే నోటిఫైడ్ పథకాలను నిర్వహించడానికి పథకాలకు 'ఫండ్' సృష్టించబడిన విధానాన్ని కూడా అందిస్తాయి;

(iv) అసంఘటిత రంగ కార్మికుల యొక్క రెండు వర్గాలను కోడ్ పరిగణిస్తుందనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం యొక్క ఏదైనా లోపం లేదా

సున్నితత్వాన్ని 'వివక్ష' గా చూడాలి, అవి *(i)* భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు; మరియు *(ii)* రాజ్యాంగంలోని ఆర్టికల్ *14* ప్రకారం నిర్వచించిన విధంగా అసంఘటిత కార్మికుల ఇతర వర్గాలు 'అసమానంగా' లేదా 'భిన్నంగా' ఉల్లంఘన లేదా 'సమానత' నిబంధనను ఉల్లంఘించడం. కోడ్ 'భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల సామాజిక భద్రత మరియు సంక్షేమ ప్రయోజనాల కోసం ప్రత్యేకమైన' నిధులు' ఏర్పాటును అందిస్తుంది.

*(v)* సమస్యను పరిష్కరించడానికి ఉద్యమ స్ఫూర్తితో ఎదుర్కొని అవసరమైతే సుప్రీం కోర్టును ఆశ్రయించి మాండమస్ ద్వారా వివిధ రంగాలలో పనిచేసే అసంఘటిత కార్మికుల మధ్యవ్యత్యాసాలనూ, అసమానతలను తొలగించుకోడానికి ఈ అసంఘటిత రంగ సాంఘిక భద్రతా కోడ్ *2020* ని ఉపయోగించుకోవాలి.

*(vi)* రెండవది నోటిఫికేషన్ ద్వారా ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కోడ్ క్రింద కేటాయించిన విధులను నిర్వహించడానికి "అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా బోర్డులుగా " గా పిలువబడే స్టేట్ బోర్డును ను కలిగి ఉంటుంది (సెక. *6 (9)*

*(vii)* ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిబంధనలను రూపొందించాలి.

*(viii)* నోటిఫికేషన్ ద్వారా ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఈ కోడ్ క్రింద కేటాయించిన విధులను నిర్వహించడానికి "భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు" గా పిలువబడే 'బోర్డు' ను ఏర్పాటు చేయాలి.(సెక. *7 (1))*

*(ix)* ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిబంధనలను రూపొందించాలి.

*(x)* అసంఘటిత కార్మికుల కోసం సాంఘిక భద్రతా పథకాలను నిర్వహించడానికి సంబంధిత 'ఫండ్' ఏర్పాటు చేసే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కలిగి ఉండాలి.

## ప్రతిపాదిత సవరణలు

*(1)* ఈ కోడ్ ను రాష్ట్రాల పరిధిలో ప్రారంభించే ప్రయోజనాల కోసం సెక్షన్ *1 (3)* కింద 'రాష్ట్ర ప్రభుత్వాలను' చేర్చడం;

*(2)* సెక్షన్ *2 (85)* కింద 'అసంఘటిత రంగం' అనే పదానికి విస్తృత అర్థాన్ని ఇవ్వడానికి 'సంస్థ' యొక్క నిర్వచనాన్ని చేర్చాల్సిన అవసరం ఉంది;

*(3)* సెక్షన్ *2 (85);* కింద 'అసంఘటిత రంగంలో' పని చేయాల్సిన కనీస సంఖ్యలో వ్యక్తుల అవసరం యొక్క ప్రవేశ భాగాన్ని తొలగించాల్సిన అవసరం ఉంది.

*(4)* సెక్షను *2 (90)* లో 'వేతన కార్మికుడు' నిర్వచనం ప్రకారం అన్ని పరిస్థితులలో ' వ్యవసాయ కార్మికుడిని' చేర్చడం.

*(5)* నిర్వచనం నిబంధన ప్రకారం 'గిగ్ వర్క్' యొక్క నిర్వచనాన్ని చేర్చడం.

## (14). NASS-National Alliance of social Security- నాస్ మరియు సభ్యులు గురించి:

నేషనల్ అలయన్స్ ఆఫ్ సోషల్ సెక్యూరిటీ (National Alliance of social Security- NASS) అనేది సభ్యత్వం ఆధారంగా ఏర్పడిన ఏడు అసంఘటిత రంగ కార్మికులయొక్క యూనియన్ల కూటమి. అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రతా హక్కులను నిర్ధారించడానికి, సమిష్టి ప్రతిపాదనలను రూపొందించడానికి ఇది 2010 లో స్థాపించబడింది. భారతదేశంలోని అసంఘటిత రంగ కార్మికుల హక్కులతో పనిచేసిన చరిత్ర కలిగిన FNV మరియు దాని భాగస్వామ్య సంస్థలు అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రతా హక్కుల గురించి ప్రచారం చేయడానికి NASS వేదికగా కలిసి ఒక కూటమిగా ముందుకు వచ్చారు.

### నాస్ కూటమిలోని సభ్య సంస్థలు:

#### 1.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ APVVU మరియు తెలంగాణా వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ TVVU

APVVU & TVVU అనేవి వ్యవసాయ కార్మికులు, చిన్న, సన్న, కౌలు రైతులు, మత్స్యకారులు, స్వదేశీ ప్రజలు, గొర్రెల కాపరులు & గ్రామీణ చేతివృత్తులవారి తో ఏర్పాటు చేసు కున్న 5 6 2 మండల (బ్లాక్) స్థాయి యూనియన్ల యొక్క రాష్ట్ర స్థాయి సమాఖ్యలు. భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగణా రాష్ట్రాలలో 18 జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. అన్ని సమాఖ్య మండల యూనియన్ల ప్రస్తుత సభ్యత్వం 6,92,400. 1991 సంవత్సరంలో APVVU ఉనికిలోకి వచ్చింది, 1998లో పూర్తి స్థాయిలో రాష్ట్ర స్థాయి సమాఖ్యగా ఏర్పడింది. 2015సం.లో పూర్తి స్థాయిలో TVVU ఏర్పడింది. సభ్యత్వం లోనూ మరియు నాయకత్వం లోనూ 56% మహిళలు ఉన్నారు.

### 2. Building and Wood workers International - BWI బిల్డింగ్ & వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్

బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (BWI) అనేది భవన నిర్మాణ, సామగ్రి, కలప, అటవీ మరియు అనుబంధ రంగాలలోని కార్మిక సంఘాల యొక్క అంతర్జాతీయ యూనియన్ల ఫెడరేషన్. ప్రపంచవ్యాప్తంగా పై రంగాలలో కార్మిక సంఘాలను ప్రోత్సహించడానికి మరియు సుస్థిర అభివృద్ధి సాధనకు కార్మికుల హక్కులను ప్రోత్సహించడానికి 2005 లో BWI సమాఖ్య స్థాపించబడింది. సంబంధిత రంగాలలో పనిచేసే కార్మిక సంఘాలతో కలిసి పని చేస్తుంది.

అంతర్జాతీయ కార్మిక సంఘం (ILO), ఏషియా డెవలప్ మెంట్ బ్యాంక్ (ADB) ప్రపంబ్యాంకు (W.B) తో పాటూ అంతర్జాతేయ ట్రేడ్ యూనియన్ ల తో కలిసి పని చేస్తుంది. ప్రధానంగా అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ (ITUC) లో సభ్యత్వం తో ప్రత్యేక హోదా కలిగి వుంది.

## 3. Home Net South Asia - HNSA. హోమ్ నెట్ సౌత్ ఆసియా.

హోమ్ నెట్ సౌత్ ఆసియా (HNSA) ఆసియాలోని ఎనిమిది దేశాలలో విస్తరించి ఉన్న గృహ ఆధారిత (కుటీర పరిశ్రమలు, స్వయం ఉపాధి) కార్మికుల సంఘాలతో పనిచేసే ప్రాంతీయ నెట్ వర్క్. వీటిలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, భారతదేశం, మాల్దీవులు, నేపాల్, పాకిస్తాన్ మరియు శ్రీలంకదేశాల సంఘాలు వున్నాయి. దక్షిణ ఆసియాలో ఇంటివద్దే పనిచేసే (గృహ-ఆధారిత) కార్మికుల కోసం 2000 లో ఏర్పడిన మొట్ట మొదటి ఏకైక నెట్ వర్క్ HNSA. వివిధ కార్యక్రమాల ద్వారా, గృహ-ఆధారిత కార్మికులు మరియు వారి సంఘాల ప్రాంతీయ సంఘీభావాన్ని పెంపొందించడం, ఈ సంఘాలు జాతీయ గణాంకాలలో స్థానం పొందడం, సంబంధిత విధానాల కోసం సలహాలు ఇవ్వడం చేస్తోంది.

ప్రభుత్వ కార్యక్రమాలు, మరియు కార్మికుల హక్కులను నిర్ధారించడం, వారి సామూహిక స్వరాన్ని బలోపేతం చేయడం, మెరుగైన ఆర్థిక అవకాశాల సమీకరణ మరియు సామాజిక భద్రతను పొందేలా చేయడం.

గ్రామ స్థాయి సంఘాల సామర్థ్యాలను పెంపొందింప చేయడం ద్వారా గృహ ఆధారిత కార్మికుల స్థాయిని పెంచడం ద్వారా మహిళలను, గృహ ఆధారిత కార్మికులను శక్తివంతం చేస్తాయి మరియు వారి జీవితాలను మరియు జీవనోపాధిని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

## 4. National Association of Street Vendors of India -NASVI.(నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా).

NASVI అనేది వీధి వ్యాపారుల సంఘాల జాతీయ సమాఖ్య. ఇండియా లో దేశవ్యాప్తంగా వేలాది మంది వీధి అమ్మకం దారుల జీవనోపాధి హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న సంస్థ NASVI. 1998 లో నెట్ వర్క్ గా ప్రారంభమైంది, 2008 లో 1860 నాటి సొసైటీ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద NASVI రిజిస్టర్ చేయబడింది. నాస్వీని స్థాపించడం వెనుక ప్రధాన లక్ష్యం భారతదేశంలో వీధి అమ్మకందారుల సంఘాలను ఒక వేదిక పైకి తేవడం తద్వారా సాంఘిక భద్రత కొరకు సమిష్టిగా పోరాడటం. ఇది సుమారు 10 మిలియన్ల (కోటి) మంది జీవనోపాధి సుస్థిరత కొరకుపని చేస్తోంది..

ట్రేడ్ యూనియన్లు, ప్రజా సంఘాలు(CBO)లు, ప్రభుత్వేతర సంస్థలు (NGO), న్యాయవాదులు వంటి నిపుణులు, ఉపాధ్యాయులు,డాక్టర్లు మరియు సామాజిక కార్యకర్తలు (వీధి విక్రేతల

సాధికారత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నవారు) మొదలైన వారు సభ్యులుగా వున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల నుండి 888 సంఘాల తో 528645 మంది సభ్యులు ఉన్నారు. అస్సామ్, జమ్మూ కాశ్మీర్, బీహార్, .ఢిల్లీ, గుజరాత్, జార్ఖండ్,కేరళ, మణిపూర్, మహారాష్ట్ర,ఒరిస్సా, రాజస్థాన్, రాజస్థాన్, త్రిపుర,, ఉత్తర ప్రదేశ్, హర్యానా, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, పంజాబ్,మేఘాలయ, కర్నాటక, తమిళ నాడు, వెస్ట్ బెంగాల్, గోవా, పాండిచ్చేరి, మరియు ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలోని వీధి వ్యాపారుల సంఘాలతో పని చేస్తూ వుంది.

## 5. Social Awareness and Voluntary Education- SAVEసామాజిక అవగాహన మరియు స్వచ్ఛంద విద్య.

SAVE(సేవ్)లాభాపేక్షలేని ఒక సామాజిక పునర్నిర్మాణ సంస్థ. ఇది1993 సంవత్సరంలో A.అలోసియస్ గారిచే తమిళనాడులో స్థాపించబడింది. బాల కార్మికత్వ నిర్మూలన, మహిళల హక్కులను పరిరక్షించడం, వస్త్రాల విక్రయ గొలుసులో కార్మిక ప్రమాణాలను ప్రోత్సహించడం ద్వారా ఉద్యోగ సంబంధాలనుమెరుగు పరుస్తుంది. కార్మికులకు కార్యాలయంలో శిక్షణ ఇవ్వడం ద్వారా ఉత్పత్తి ప్రక్రియను వేగవంతం చేయడానికి కార్మికుల నైపున్యతలను పెంపొందించడానికి సహాయపడుతుంది. చర్చల ద్వారా సంస్థాగత అంతరాలను పరిష్కరించడానికి MSI-TN ( Multi-stake holders Initiative-tamilnaadu) ప్రోత్సహిస్తోంది. సరళమైన కార్మిక విధానాల కోసం సాధారణ లక్ష్యాల గురించి చర్చించడానికి, ప్రోత్సహించడానికి మరియు అమలు చేయడానికి వ్యాపారులతో సహా సంబంధిత వ్యక్తుల మధ్య చర్చలు జరుపుతుంది.

## 6. Self employed Women's Association – SEWA. - సెల్ఫ్ ఎంప్లాయ్డ్ ఉమెన్స్ అసోసియేషన్

సేవా సంస్థ 1972 లో గుజరాత్ లో నమోదు చేయబడిన ట్రేడ్ యూనియన్. ఇది పేద, స్వయం ఉపాధి మహిళా కార్మికుల సంస్థ. వీరు తమ సొంత శ్రమ ద్వారా లేదా చిన్న వ్యాపారాల ద్వారా జీవనోపాధి పొందే మహిళలు . వీరు అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు. వాస్తవానికి, మహిళా కార్మికులు లెక్కించబడరు, మరియు కనిపించరు. వీరికి ఎలాంటి సాంఘిక భద్రతా ఉండదు.SEWA యొక్క ప్రధాన లక్ష్యం మహిళా కార్మికులు పూర్తి స్థాయిలో కార్మికులుగా గుర్తింప బడడం. పూర్తి ఉపాధి అంటే కార్మికులు పని భద్రత, ఆదాయ భద్రత, ఆహార భద్రత మరియు సామాజిక భద్రత (కనీసం ఆరోగ్య సంరక్షణ, పిల్లల సంరక్షణ మరియు ఆశ్రయం) పొందే ఉపాధి. ప్రతి కుటుంబం పూర్తి ఉపాధి పొందేలా SEVA సంస్థ మహిళలను సమీకరిస్తుంది, సిద్ధం చేస్తుంది. స్వావలంబన ద్వారా మహిళలు స్వయంప్రతిపత్తి కలిగి ఉండాలి, వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా,

ఆర్థికంగా మరియు వారి నిర్ణయాత్మక సామర్థ్యం కలిగి వుండాలి. 2002 లో రెండవ జాతీయ కమిషన్ ఆన్ లేబర్ ఏర్పాటు చేసిన ఉప సంఘంలో సభ్యత్వం ఉన్నందుకు గర్వించదగిన స్థానాన్ని సాధించడంలో సేవా(SEVA) సంస్థ పాత్ర శ్లాఘనీయం.

## 7. **National Alliance for Domestic Workers**NADW- నేషనల్ అలయన్స్ ఫర్ డొమెస్టిక్ వర్కర్స్ .

ఇది ఒక నెట్ వర్క్. భారత దేశమంతటా ట్రేడ్ యూనియన్లతో నూ, డొమెస్టిక్ వర్కర్ల (ఇండ్లలో పనిమనుషులు) సమాఖ్యలతోనూ తోనూ పని చేస్తూంది. డొమెస్టిక్ వర్కర్లను, సంఘటిత పరచడం, నాయకత్వం పెంపొందించి వారి న్యాయమైన కోర్కెల కోసం డిమాండ్ చేసేలా వారిని చైతన్య పరచడం చేస్తుంది.దోపిడీ నుండి, చులకనగా చూసి అవమానించే పరిస్థితి నుంచి బయట పడి ఆత్మగౌరవం కోసం పోరాడే తత్వాన్ని వారిలో తీర్చి దిద్దేనడుకు కృషి చేస్తూంది.వారిపట్ల జరుగుతున్నా దౌర్జన్యకర దాడులను, హింసను అరికట్టడానికి పాటుపడుతుంది.

పేదలు, రైతులు,మహిళలు,దళితులూ, ఆదివాసీలు, మైనారిటీలు మొదలైన అణగారిన వర్గాల వారు రాజకీయ హక్కుల నుండి దూరంగా నెట్టి వేయబడుతున్నారు. వీరందరినీ చైతన్యపరిచి, సంఘతటి పరిచి వారికి అండగా నిలబడింది. లౌక్కికత్వం కలిగి, శాంతియుతంగా హక్కుల కోసం ఉద్యమాలు నిర్మించే వారితో దేశ స్థాయిలో, ప్రపంచ స్థాయిలో నెట్వర్క్ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా వుంతుంది.

## *NASS చేపట్టిన కార్యక్రమాల గురించి మరికొంత:*

2012 లో దిల్లీలో ఒక పెద్ద ప్రజా సదస్సు మరియు ఊరేగింపు జరిగింది. అసంఘటిత కార్మికులు, నాయకులు 1200 మందికి పైగా పాల్గొన్నారు. ప్రధానంగా అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రతా హక్కుల గురించి డిమాండ్ చేయడం జరిగింది. కార్మిక శాఖ మంత్రికి తమ డిమాండ్లకు సంబందించిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

2014 డిశంబరు 14 న 200 మంది అసంఘటిత రంగ కార్మికులతో జాతీయ స్థాయి సదస్సు జరిగింది. వీరితో పాటూ రాజకీయ నాయకులూ, మేధావులు, విద్యావేత్తలూ, వ్యాపారులూ. తదితరులూ పాల్గొన్నారు. భవిష్యత్తులో సామాజిక భద్రతా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసుకోడా నికి కార్మిక శాఖ మంత్రి దృష్టిని కేంద్రీకరించడానికి ఇది దోహద పడింది. నాస్

తన కృషి వల్ల ఆంధ్ర ప్రదేశ్ లో సంక్షేమ బోర్డ్ లో అసంఘటిత కార్మిక ప్రాతినిత్యం ఉండే విధంగా హై కోర్ట్ ఆదేశాలు పొందడం జరిగిం ది.

అదే విధంగా బీహార్ ప్రభ్వుము 2012 లో "బీహార్ శతాబ్ది అసంఘటితరంగ కార్మిక మరియు శిల్పకారుల సురక్ష యోజన 2011" తీసుకు రావడం జరిగింది. ఇది "అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రతా చట్టం 2008" అమలు కోసం నాస్ చేసిన నిరంతర కృషి ఫలితం.

నాస్ ఎంతో పోరాటం చేసిన తరువాత గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం చట్టం రూల్స్ రూపొందించి "అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డ్" ఏర్పాటుచేయడం జరిగింది.

సాంఘిక భద్రత ప్రచారం చేసి 7 రాష్ట్రాల నుండి 10 లక్షల సంతకాలు సేకరించడం జరిగింది, అదే సందర్భంలో ఆయా రాష్ట్రాల MLA లను, MP లను కలిసి మద్దతు కోరుతూ సంతకాలు సేకరించడం జరిగింది.

కోవిడ్19పై నాస్ సభ్య సంస్థలు చైతన్య కార్యక్రమాలు, చేపట్టడం జరిగింది.

నాస్ సభ్య సంస్థలు ఆయా రాష్ట్రాల్లో కోవిడ్19 వల్ల అసంఘటిత కార్మికుల దుస్థితిని, ఇక్కట్లను పరిశీలించి ఉపశమనం కొరకు చేపట్టిన కార్యక్రమాలు, కార్మికుల డిమాండ్లు తెలుసుకుని ఆయా రాష్ట్రాల స్థాయిలో 80 కేస్ స్టోరీలు సిద్ధం చేయడం జరిగింది.
అదే విధంగా కోవిడ్ మహమ్మారి సందర్భంగా అసంఘటిత కార్మికుల డిమాండ్లు క్రోడీకరించడం జరిగింది. వారి ఆరోగ్య భద్రతా మరియు రక్షణగురించి డిమాండ్లు సిద్ధం చేయడం జరిగింది.
సోషల్ సెక్యూరిటీ కోడ్ అమలు తీరు తెన్నుల పై సభ్య సంస్థల తో జాహ్నవి గారు సంధాన కర్త గా వెబినార్ (ఆన్ లైన్ మీటింగ్) నిర్వహించడం జరిగింది. ప్రధాన వక్త గా NLSIU లో వ్యవస్థాక సభ్యులుగా కొనసాగుతున్న ప్రొఫెసర్ బాబూ మాథ్యూ గారు పాల్గొనడం జరిగింది.
అదే విధంగా ప్రొఫెసర్ శరత్ బాబుగారు,కర్నాటక లా యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రధాన వక్తగా ఒక వేబినార్ నిర్వహించడం జరిగింది.చర్చల అనంతరం సాంఘిక భద్రతా కోడ్ రూప కల్పనా మరియు తీరుతెన్నులపై ఒక పొజిషన్ పేపర్ తీసుకు రావడం జరిగింది.

APVVU

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ APVVU
తెలంగాణా వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ TVVU